కర్ణాటక మధ్య అధ్యక్షమండలము

ఆరాధన క్రమము - జూన్ 2019

దేవుని యొక్క సృష్టిని పెంపొందింపజేయుట

పర్యావరణ ఆదివారము

ప్రార్థనః

సృష్టికర్తయైన దేవా, నీవు సృష్టించినవన్నియు ఎంతో అద్భుతం మరియు మంచిదని గ్రహించితిరి. నిర్వాహకుడవైన దేవా, నీవు ప్రతిదాన్ని పెంపొందింపజేసి పోషించుటయందు ఆనందించితిరి. విమోచన కర్తయైన దేవా, మా నిరీక్షణను మరియు నమ్మకమును ఏర్పరచుటకు మీ పనిని అద్భుతముగా ఏర్పరచితిరి. మాకు ఎల్లప్పుడు మార్గదర్శకుడవైన మా గొప్ప దేవా, మిమ్మును మేము ఎల్లప్పుడు ఆత్మతోను సత్యముతోను ఆనందించుటకు సహాయము చేయుము. **ఆమేన్.**

ప్రారంభ పాటః (అందమైన భూమి కొరకు)

ఆరాధనకు పిలుపుః

త్రియేక దేవుని నామము ద్వారా, ఈ ఆరాధనను ప్రారంభించుకుందాం. ఇప్పుడు మనము ఆయన కొరకు ఎదురుచూచెవారమైయుందుము, ఎందుకనగా, మన ప్రభువైన దేవుడు మనమధ్యలో నివాసము చేయుచున్నాడు. మన ప్రభువైన దేవుడు మనమధ్యలో సమాధానమును మరియు న్యాయమును ఏర్పరచియున్నాడు; మరియు మన ప్రభువైన దేవుడు, సృష్టిలో అందమును మరియు ప్రశాంతతను ఏర్పరచియున్నాడు. **ఆమేన్.**

ఆజ్ఞలు మరియు ప్రవక్తల యొక్క సారాంశముపై మన ప్రభువు పలికిన మాటలుః

ఏక ప్రభువైన యేక దేవుడు, నీ దేవుడైన యెహోవాను నీవు నీ పూర్ణ హృదయముతోను, ఆత్మతోను, మనస్సుతోను మరియు పూర్ణ బలముతోను వెదకవలెను. మరియు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను. ఎందుకనగా మనమందరము దేవుని స్వరూపమైయున్నాము మరియు ఆయన చేతులతో జాగ్రత్తగా నిర్మింపబడియున్నాము.

బాధ్యతాయుతమైన పర్యావరణకు పది ఆజ్ఞలుః

నాయకుడు: నేను తప్ప వేరొక దేవుడు మీకు ఉండకూడదు

సభికులు: దేవా మీరే మా సృష్టికర్తవు, గనుక ఈ సృష్టిని ఆరాధించకుండునట్లు మాకు సహాయము చేయుము.

నాయకుడు: ఏ రూపమునయినను, విగ్రహమునయినను నీవు చేసికొనకుండదు వాటికి సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదు.

సంఘము: దేవా, మిమ్మును ఆత్మతోను సత్యముతోను ఆరాధించుచున్నాము. గనుక మిమ్మును తప్ప వేరే ఎవరిని ఆరాధింపకుండునట్లు సహాయము చేయుము.

నాయకుడు: నీదేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింపకుండదు.

సంఘము: అన్ని వనరులకు కారణభూతుడైన మా దేవా ఈ ప్రకృతి యొక్క వనరులను కాపాడుకొనుటకు మాకు సహాయము చేయుము.

నాయకుడు: విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము.

సంఘము: దేవా, మీరు ఆరు దినములు సమస్తమును సృజించి విశ్రాంతి దినమును పరిశుద్ధపరచితిరి.

నాయకుడు: నీ తల్లితండ్రులను సన్మానించుము

సంఘము: మా తల్లియు తండ్రియైన దేవా, మా తండ్రి భూమిని మరియు తల్లి భూమిని సన్మానించుటకు మాకు నేర్పించుము.

నాయకుడు: నరహత్య చేయకూడదు

సంఘము: జీవము కలిగిన దేవా, అన్ని జీవులను గౌరవించుటకు మాకు సహాయము చేయుము.

నాయకుడు: వ్యభిచరింపకూడదు

సంఘము: దేవా నీవు నమ్మకముకలిగిన దేవుడవు, మా గృహనిర్వహత్వములో జాగ్రత్త వహించుటకు సహాయము చేయుము.

నాయకుడు: దొంగిలకూడదు

సంఘము: దేవా, నీవు నీతిపరుడవు, ఈ భూమి యొక్క వనరులను మా లాభము కొరకు దోపిడి చేయకుండునట్లు సహాయము చేయుము.

నాయకుడు: పొరుగువానిమీద అబద్ధ సాక్షము పలుక కూడదు

సంఘము: దేవా మీరేమా నాయకుడవు, మా పిలుపునకు స్పందించి నీతిగా సహా - సుష్టించుటలో పొందుటకు సహాయము చేయుము.

నాయకుడు: నీ పొరుగువాని ఇల్లునైనను, భార్యనైనను, అతని దాసుడునైనను, దాసినైనను మరియు దేనినైనను నాశింపకూడదు.

సంఘము: దేవా, నీవు యధార్థమైన దేవుడవు, మీ స్థిరాస్థికి మేము యజమానులు కాకుండునట్లు, సహాయము చేయుము.

స్తుతి కృతజ్ఞతా ప్రార్థన:

నాయకుడు: పరమందున్న సృష్టికర్తయైన మా ప్రియ దేవా; లెక్కించలేని మీ అమూల్యమైన, విస్తారమైన మరియు సవిస్తారమైన సృష్టిని గూర్చిన మనస్సును బట్టి.

సభికులు : మీ కార్యములు ఎంత గొప్పవి, ఓ ప్రభువా! మీ ఆలోచనలు ఎంతో లోతైనవి.

నాయకుడు: ఈ భూమికిని మా సృష్టికి ప్రియమైన దేవా; అద్భుతమైన తలంపులతో కూడిన మీ కల్పన కొరకు మరియు ప్రతిఫలించే మీ సృష్టి ఎంత గంభీరమైనది.

సభికులు: మీ కార్యములు ఎంత గొప్పవి, ఓ ప్రభువా! మీ ఆలోచనలు ఎంతో లోతైనవి.

నాయకుడు: మా సృష్టికి ప్రియమైన దేవా; విమోచించె దృష్యమైన ఈ సృష్టిలో మీ కృపను సూచించు ప్రత్యక్షపర్చబడే మీ మహిమ ప్రభావములు

సభికులు: మీ కార్యములు ఎంతో గొప్పవి, ఓ ప్రభువా! మీ ఆలోచనలు ఎంతో లోతైనవి, ఆమేన్.

నాయకుడు: ఒప్పుకోలుకు పిలుపు

నీతి సమాధానములకు దేవా, మేము మీ సమస్త సృష్టివలన మేలు పొందిన వారము; అందుల కొరకు నీవు మమ్మును గృహ నిర్వాహకులనుగా పిలిచితివి. మీ సృష్టి యెడల బాధ్యతతో కూడిన మనస్సు కలిగియుండుటకు మీ కృపా కనికరములు ప్రసాదించుము. మా అజాగ్రత్తను బట్టి మరియు స్వార్థపూరితమైన అధిగమించిన కార్యముల కొరకు మమ్మును క్షమించుమనిః ప్రభువా మిమ్మును ప్రార్థించుచున్నాము.

పిల్లలు : (Child) ప్రభువా నా అజ్ఞానము మరియు అజాగ్రత్త కొరకు, నేను నీ సృష్టియెడల జాగ్రత్త తీసుకోలేకపోతిని. నేను వానిని నశింపజేసినందులకు, వాటి ఆకులను, మరియు పువ్వులను పెరికివేసినందులకు; ప్రభువా నన్ను క్షమించుము.

యౌవనులు : (Youth) ప్రభువా నా ఆతురతలో త్వరితముగా నన్ను సృష్టించుటలో, నేను నీ సృష్టిని ప్రేమించక యుంటిని. నేను నీ సృష్టిలోని ఆశయాలను నెరవేర్చుటకు ఆశించి నా ప్రతిఫలమును కోరితిని; అందులకు

నన్ను క్షమించుము ప్రభువా.

యుక్త వయస్కులు: (Adult) ప్రభువా నా కుటుంబములోని నా పనులు బాధ్యతలు అధికముగా ఉన్నందున, నీ సృష్టియెడల నేను స్పందించకయుంటిని. నా దృష్టిని ఇతర సవాలులపై నుంచి నీ సృష్టిలోని మంచితనాన్ని దృష్టించుటకు మరచిపోతిని. అందులకు నన్ను క్షమించుము ప్రభువా.

పెద్దవారు: (Senior) ప్రభువా నా నిర్మిత స్థలాలలో, నేను నీ సృష్టిమంచితనములోని మాధుర్యాన్ని అనుభవించుటకు గుర్తించక. ఒక తాత/అవ్వగా, తండ్రి/తల్లిగా, కుమారుడు/కుమార్తెగా, సహోదరునిగా/సహోదరిగా, స్నేహితునిగా మరియు భార్య/భర్తగా నేను నా బాధ్యతలకు చోటిచ్చి నీ సృష్టిని గూర్చిన భాగస్వామ్యమును ఎరుగకపోతిని. అందులకు నన్ను క్షమించుము ప్రభువా.

ఆదరణ వాక్కులు: (Words of Comfort) నేను మిమ్ము గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవుకాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లుగా అవిసమాధానకరమైన ఉద్దేశములేగానీ హానికరమైనవి కావు. ఇదే యెహోవా వాకు. యిర్మియా **29:11**

క్షమాపణ ప్రార్థన:

ప్రభువు మనకు ఇచ్చిన ఈ అందమైన భూమిలో శ్రేయస్సును కోరుకొందాము. ప్రభువునందు భూమి యొక్క శ్రేయస్సు కొరకు ప్రార్థించుదము. భూమి శ్రేయస్సు పొందుదల వలన మనము సంపన్న పొందెదము.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. యోహాను **3:16** స్వేచ్ఛగా కాక దానిని లోపరచినవాని మూలము వ్యర్థపర్చబడెను. రోమీయులకు **8:21**

సర్వశక్తిగల దేవా! సుసంపన్నమైన నీ సృష్టినిబట్టి మేము బహుగా సంతోషించున్నాము, నీ సృష్టి యంతటి చూడగలుగుచున్నాము. నీవు మా వద్దకు వచ్చుట ఎల్లప్పుడునూ మాతో నిలిచియుండు నీ సన్నిధికి సూచనగా సంరక్షించుట యందే అన్నిటిలో నీ మహిమను కనుగొనుచున్నాము. మా ప్రభువైన యేసుక్రీస్తు పాదములక్రింద ప్రపంచమంతటిని వుంచియున్నావు, నీతోను పరిశుద్ధాత్మతోను నిత్యము జీవించుచు పరిపాలించుచుండు మా ప్రభువు ద్వారా వేడుకొనుచున్నాము. **ఆమేన్.**

బైబిల్ పాఠములుః

ఆది **1:28-31**
కీర్తనలు **104:1-23**
ప్రకటన **22:1-5**
లూకా **1:22-31**

మా కొరకు తండ్రికి విజ్ఞాపన చేయు యేసయ్య, పంచభూతముల కొరకు, పంచభూతములతోను, ప్రార్థించుటలో ఏకస్వరం, ఏకఆత్మ కలిగిఉండులాగున మాకు సహాయం దయచేయండి.

స్వరం 1:- వాయువు (గాలి) దేవా నేను నీ యొక్క సృష్టిని మరియు గాలిచేత జీవ విత్తనాలను తీసుకెళ్ళి అవి ఎదుగుటకు సహాయపడుదానను అయినప్పటికి నేను నేను నాశనం చేయు తూర్పుగాలిగా జ్ఞాపకం చేయబడుతున్నాను.

స్పందన:- దేవా, నీవు నన్ను సృష్టించిన ప్రణాళిక నాకు తెలిసేయున్నది గనుక ఇతరులు నన్ను ఆ ప్రణాళిక చొప్పున అర్థం చేసుకొనులాగున సహాయం దయచేయండి.

స్వరం 2:- దేవా, నేను నీ పరిశుద్ధాత్మకు సూచనగా మరియు నీ నుండి జనులకు వాగ్దాన సహాయకుడిగా ఉన్నాను. కాని నరకంలో నిత్యం మండుచున్న అగ్ని వలె ఇతరులచే సూచించబడుచున్నాను.

స్పందన:- దేవా, నీవు నన్ను సృష్టించిన ప్రణాళిక నాకు తెలిసేయున్నది గనుక ఇతరులు నన్ను ఆ ప్రణాళిక చొప్పున అర్థం చేసుకొనులాగున సహాయం దయచేయండి.

స్వరం 3: దేవా నేను జీవనోపాధి యొక్క జీవనంగా నీ చేత సృష్టించబడ్డాను కాని నేను యుద్ధం మరియు ఘర్షణలకు కారణంగా చేయబడ్డాను.

స్పందన:- దేవా, నీవు నన్ను సృష్టించిన ప్రణాళిక నాకు తెలిసేయున్నది గనుక ఇతరులు నన్ను ఆ ప్రణాళిక చొప్పున అర్థం చేసుకొనులాగున సహాయం దయచేయండి.

స్వరం 4: దేవా, నేను నా జీవితాన్ని త్యజించి, నీ యొక్క సమస్త సృష్టిని భరించుదానను కాని ఇప్పుడు నేను ఆశీర్వాదముగా కాక కేవలం ఒక ఆస్తిగా మాత్రమే చూడబడుచున్నాను.

స్పందన:- దేవా, నీవు నన్ను సృష్టించిన ప్రణాళిక నాకు తెలిసేయున్నది గనుక ఇతరులు నన్ను ఆ ప్రణాళిక చొప్పున అర్థం చేసుకొనులాగున సహాయం దయచేయండి.

స్వరం 5: దేవా, సరిహద్దు సమస్యలు తలెత్తినప్పుడు కూడ నేను మీ ఖాళి స్థలాన్ని కలిగి ఉన్నాను.

స్పందన:- దేవా, నీవు నన్ను సృష్టించిన ప్రణాళిక నాకు తెలిసేయున్నది గనుక ఇతరులు నన్ను ఆ ప్రణాళిక చొప్పున అర్థం చేసుకొనులాగున సహాయం దయచేయండి.

ఆశీర్వాదం: నీవు త్రిత్వమైన దేవునిలో ఏకమై ఉన్నదానిని బట్టి, సర్వశక్తి అయిన దేవుని ఆశీర్వాదం దేవుని జీవమూలము మరియు జీవం యొక్క బలం నీతో ఉండును గాక. **ఆమేన్.**

తెలుగులో అనువదించిన వారుః
రెవ. జార్జ్ ముల్లర్
రెవ. బి. ఆశ
జె. దయాకర్, కెటిసి విద్యార్థి,
కె. మానస, యుటిసి విద్యార్థి